శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:51 సూర్యాస్తమయం - సా. 6:08 తిథిజి చవితి ఉ. 9:15 వరకు తరువాత పంచమి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం ఉత్తరాభాద్ర రా. 12:44ం వరకు తరువాత రేవతి యోగం శివ ఉ. 9:08 వరకు కరణం విష్టి ఉ. 9:15 వరకు బవ రా. 8:04 వరకు వర్జ్యం ఉ. 11:29 నుండి మ. 12:58 వరకు దుర్ముహూర్తం సా. 4:37 నుండి సా. 5:23 వరకు రాహుకాలం సా. 4:43 నుండి సా. 6:08 వరకు యమగండం మ. 12:29 నుండి మ. 1:54 వరకు గుళికాకాలం మ. 3:19 నుండి సా. 4:43 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:15 నుండి ఉ. 6:03 వరకు అమృత ఘడియలు రా. 8:23 నుండి రా. 9:52 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:52 వరకు

e-paper

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

ఆదివారం | 2-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com


నిజాలు బయటకు రావాలి.. వారిని కఠినంగా శిక్షించాలి
సమంత
సినీ కబుర్లు



## 50 లక్షల 65 వేల కోట్లతో కేంద్రం

# ₹ భారీ వార్షిక బడ్జెట్!

### పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



2025-26 వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు అని ప్రకటన

రక్షణ రంగానికి అత్యధికంగా రూ.4.91 లక్షల కోట్లు

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 01 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. (మిగతా 2 వ పేజీలో)

### కేటాయింపుల వివరాలు ఇవిగో

| |
|---|
| రక్షణ రంగం- రూ.4,91,732 కోట్లు |
| గ్రామీణాభివృద్ధి- రూ.2,66,817 కోట్లు |
| హోంశాఖ- రూ.2,33,211 కోట్లు |
| వ్యవసాయం, అనుబంధ రంగాలు- రూ.1,71,437 కోట్లు |
| విద్యా రంగం- రూ.1,28,650 కోట్లు |
| ఆరోగ్య రంగం- రూ.98,311 కోట్లు |
| పట్టణాభివృద్ధి- రూ.96,777 కోట్లు |
| ఐటీ, టెలికాం రంగం- రూ.95,298 కోట్లు |
| ఇంధన రంగం- రూ.81,174 కోట్లు |
| పారిశ్రామిక, వాణిజ్య రంగాలు- రూ.65,553 కోట్లు |
| సామాజిక సంక్షేమ రంగం- రూ.60,052 కోట్లు |
| శాస్త్ర సాంకేతిక రంగం- రూ.55,679 కోట్లు |




తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం

కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి

బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..



కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారులు, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య.

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 01 : గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్‌ను (మిగతా 2 వ పేజీలో)

## తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు

# బడ్జెట్ ఇచ్చింది



బడ్జెట్ పై టీపీసీసీ చీఫ్ కామెంట్స్...

మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు..

**ఈ-కబురు,హైదరాబాద్**

ఫిబ్రవరి 01 : తెలుగు మహిళ అయిన నిర్మలా సీత రామన్ కేంద్రంలో వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ఆమెకు టీపీసీసీ తరపున శుభాకాంక్షలు..తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదు..కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం..తెలంగాణ కు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చింది. లిబీహార్ ఎన్నికల బడ్జెట్ లాగా ఉంది. ఎన్నికల కోసమే బీహార్ కు నజరణాలు ఇచ్చారు..బీజేపీ తెలంగాణ పై వివక్ష చూపిస్తుంది... రాజకీయంగా తెలంగాణ ను దెబ్బతీయలని చూస్తుంది. (మిగతా 2 వ పేజీలో)

## బడ్జెట్‌లో తెలంగాణ అనే పదమే

# ఉచ్చరించలేదు



- తెలంగాణకు నిధులు తేలేని బిజెపి,కాంగ్రెస్ ఎంపిలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- కేంద్రానికి తెలంగాణ అంటే ఎంత చిన్నచూపో మరోసారి రుజువు
- బడ్జెట్‌లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, బీజేపీ పాలిత రాష్ట్రాలకే పెద్దపీట
- దేశం ఖజానా నింపే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

## డ్రీమ్ బడ్జెట్ 2025-26

# అన్ని వర్గాలకు ప్రయోజనం

2014 నుంచి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. వాటి ఫలితాలు ఇవాళ స్పష్టంగా కనబడుతున్నాయి...

వికసిత్ భారత్ లక్ష్యం - 2047 నాటికి అభివృద్ధి దిశలో బడ్జెట్

వ్యక్తిగత ఆదాయపన్ను పెంపు - 12 లక్షల వరకు మినహాయింపు

కేంద్ర బడ్జెట్ 2025-26పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ..



విద్య, వైద్యం, మౌలికవసతుల రంగంలో ఫలాలు కనబడుతున్నాయి. బడ్జెట్ లోనే కాకుండా.. బడ్జెట్ బయట కూడా కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చిన కేటాయింపులు చేస్తోంది.


**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 01 : ఈ 2025-26 బడ్జెట్ ఒక డ్రీమ్ బడ్జెట్‌గా గుర్తుండి పోతుంది. (మిగతా 2 వ పేజీలో)

# ప్రజల జేబులు నింపే బడ్జెట్ ఇది

### 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు బడ్జెట్ తగిన ప్రతిబింబం

- ప్రగతిశీల ఆర్థిక విధానాలపై ప్రధాని మోదీ ప్రశంసలు
- యువతకు కొత్త అవకాశాలు అందించే బడ్జెట్
- సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా బడ్జెట్
- ఆర్థిక వ్యవస్థకు వేగం అందించే ప్రగతిశీల నిర్ణయాలు
- ఆదాయపు పన్ను పరంగా మార్పులు
- వేతన జీవులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయం
- కొత్త, పాత పన్ను విధానాల్లో మార్పులు
- ప్రజల చేతిలో మిగులు ధనం పెరిగే అవకాశం



**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 01 : ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో శనివారం(ఫిబ్రవరి1) ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందన్నారు. బడ్జెట్‌పై శనివారం మధ్యాహ్నం మోదీ స్పందించారు. (మిగతా 2 వ పేజీలో)



4

శుభవార్త..మళ్ళీ తగ్గిన

## గ్యాస్ సిలిండర్ ధరలు



6

విజేతలకు అవార్డులు

## అందజేత..

పూర్తి జాబితా

# గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శలు
- ప్రపంచ ఆర్థిక అస్థిరతపై ఆందోళన
- ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది
- "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్" లా బడ్జెట్



ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 01 : ఇవాళ పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది' అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు (మిగతా 2 వ పేజీలో)

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది.

కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది.

ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం)



లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా.వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది.ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా... మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనా లను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.



## గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

(మొదటి పేజీ తరువాయి)

బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చింది

(మొదటి పేజీ తరువాయి)



50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదు..త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకు ంటుంది.దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బడ్జెట్‌లో అందరికి సమానంగా ఇవ్వాలి..నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పా రావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసారు.రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హెూదా, ఐ.టి.ఐ.ఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయి..రాష్ట్రం నుంచి 40 వేల కోట్ల జిఎస్టీ రూపాయలు కేంద్రానికి వెళ్తున్నాయి..మరి ఆ మేరకు అయిన తెలంగాణ కు కేంద్రం నుంచి నిధులు రావాలి కదా..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం అన్యాయం.ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలి..

## 50 లక్షల 65 వేల కోట్లతో కేంద్రం భారీ వార్షిక బడ్జెట్!

(మొదటి పేజీ తరువాయి)



మొత్తం.50,65,345 కోట్లతో రికార్డు స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.ఈసారి రక్షణ రంగానికి రూ.4.91 లక్షల కోట్లతో అత్యధిక కేటాయింపులు చేశారు. మారుతున్న ప్రపంచ సమీకరణాలు, సరిహద్దు దేశాలతో వ్యూహాత్మక వైఖరి అవలంబించడం, సరికొత్త ఆయుధాల అభివృద్ధి, సైన్యాన్ని పటిష్టం చేయడం వంటి కారణాల రీత్యా రక్షణ రంగానికి భారీగా కేటాయింపులు చేశారు.

ఈసారి రెవెన్యూ లోటు రూ.5.23 లక్షల కోట్లు కాగా, ద్రవ్య లోటు రూ.15.68 లక్షల కోట్లు. 2025-26లో మూలధన వ్యయం రూ.11.2 లక్షల కోట్లు కాగా స్థూల పన్ను రాబడి రూ.42.7 లక్షల కోట్లు అని నిర్మల వివరించారు. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.10.82 లక్షల కోట్లు కాగా, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.1.67 లక్షల కోట్లు, ఎక్సైజ్ పన్ను వసూళ్లు రూ.3.17 లక్షల కోట్లు అని వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మార్కెట్లో రూ.15.82 లక్షల కోట్ల రుణాలు తీసుకోనుంది.

### గురజాడ కవితతో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించిన కేంద్ర మంత్రి

దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..' అంటూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు కనబరిచిందని మంత్రి పేర్కొన్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ, త్వరిత, సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే మాకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని వెల్లడించారు.దేశంలో వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 7.7 కోట్ల రైతులకు ప్రయోజనం కలగనుందని చెప్పారు. పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'ను దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.బడ్జెట్ లో వేతన జీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. మధ్యతరగతి ప్రజలకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచింది. రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పించింది. టీడీఎస్ పై వడ్డీ ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.50 వేల పరిమితిని రూ. లక్షకు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించింది. అద్దె ద్వారా వృద్ధులు పొందే ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.2.4 లక్షల పరిమితిని రూ. 6 లక్షలకు పెంచింది.. 12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపును వర్తింపజేస్తామని తెలిపారు. దీనికి స్టాండర్డ్ డిడక్షన్ కూడా కలుపుకుంటే మరో రూ.75 వేల వరకు పన్ను మినహాయింపు పెరగనుంది. మొత్తంగా రూ.12.75 లక్షల వార్షికాదాయం వరకు ఆదాయపు పన్ను మినహాయింపు లభించనుంది.బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ మహిళలకు గుడ్‌న్యూస్బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన మహిళలకు కేంద్రం తీపి కబురు చెప్పింది. ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం టర్మ్ లోన్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో రూ. 2కోట్ల వరకు రుణాలు అందించనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.ఈ పథకం ద్వారా మొత్తం 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. తొలిసారి సొంత వ్యాపారాలను ప్రారంభించే, ఉన్న వ్యాపారాలను విస్తరించాలనుకునే మహిళలకు ఈ పథకం ఉపయోగపడుతుంది. అలాగే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు.

### కొత్త పన్ను శ్లాబులు..

- రూ. 4 లక్షల వరకు - పన్ను లేదు
- రూ.4 నుంచి 8 లక్షల వరకు - 5
- రూ.8 నుంచి 12 లక్షల వరకు - 10
- రూ.12 నుంచి 16 లక్షల వరకు - 15
- రూ.16 నుంచి 20 లక్షల వరకు - 20
- రూ.20 నుంచి 24 లక్షల వరకు - 25
- రూ.24 లక్షల పైన 30 శాతం

### 2025: బడ్జెట్-2025: ధరలు పెరిగేవి ధరలు తగ్గేవి ఇవే!

అలాగే ఎగుమతి, దిగుమతులపై సుంకాల మార్పులతో పలు వస్తువుల ధరలు ప్రభావితం దాంతో పలు వస్తువుల ధరలు పెరిగితే మరికొన్నింటి ధరలు తగ్గే అవకాశం ఉంది .. ప్రభుత్వం ప్రకటించిన పన్ను మినహాయింపులు అలాగే ఎగుమతి, దిగుమతులపై సుంకాల మార్పులతో పలు వస్తువుల ధరలు ప్రభావితం కానున్నాయి. దాంతో పలు వస్తువుల ధరలు పెరుగుతాయి. మరికొన్నింటి ధరలు తగ్గుతాయి. వాటి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

### ధరలు తగ్గేవి..

- క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
- ప్రాణాలను రక్షించే మందులు
- ఫ్రోజెన్ చేపలు
- ఎలక్ట్రిక్ వాహనాలు
- చేపల పేస్ట్
- తోలు వస్తువులు
- క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
- 12 కీలకమైన ఖనిజాలు
- ఓపెన్ సెల్
- భారతదేశంలో తయారైన దుస్తులు
- మొబైల్ ఫోన్లు
- వైద్య పరికరాలు
- ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు

### ధరలు పెరిగేవి..

- ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
- సిగరెట్లుజి

## ప్రజల జేబులు నింపే బడ్జెట్ ఇది

(మొదటి పేజీ తరువాయి)



'భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఈరోజు అత్యంత ముఖ్యమైనది. ఇది 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు సంబంధించిన బడ్జెట్.ఈ బడ్జెట్ ప్రతీ భారతీయుడి కలను నెరవేరుస్తుంది. బడ్జెట్ ద్వారా అనేక రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి. సామాన్యులే వికసిత్ భారత్ మిషన్‌ను ముందుకు తీసుకువెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పడుతుంది. సాధారణంగా ప్రభుత్వ ఖజానను ఎలా నింపాలన్నదానిపై బడ్జెట్ ఫోకస్ ఉంటుంది. కానీ ఈ బడ్జెట్ సామాన్యుల జేబులు ఎలా నింపాలన్నదానిపై దృష్టి పెట్టి రూపొందించినది. ఈ బడ్జెట్‌తో దేశ పౌరులు తమ కష్టార్జితాన్ని పొదుపు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. తద్వారా వినియోగం కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతుంది. అణు ఇంధన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు తలుపులు తెరవడం లాంటి చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకువచ్చిన గొప్ప సంస్కరణలు'అని ప్రధాని కొనియాడారు. కాగా, కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు ఆదాయ పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కొత్త పన్ను విధానంలో వేతన జీవులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయించడంతో పాటు పాత విధానంలోనూ శ్లాబులు మార్చి పన్ను తగ్గించారు. దీంతో ఈ బడ్జెట్ ప్రజల చేతిలో మిగులు ధనం ఉండేందుకు దోహదం చేస్తుందన్న వాదన వినిపిస్తోంది.

## డ్రీమ్ బడ్జెట్ 2025-26 అన్ని వర్గాలకు..

(మొదటి పేజీ తరువాయి)



పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే బడ్జెట్ ఇది.వికసిత్ భారత్ లక్ష్యాలను నిర్దేశించుకుని 2047 నాటికి చేరుకు నేలా రూపొందించిన బడ్జెట్.వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయం.2014లో ఇది 2 లక్షలుంటే.. ఇవాళ దీన్ని 12 లక్షలకు పెంచడం ఎవరూ ఊహించని పెద్ద సంస్కరణ.గత 20 ఏళ్లుగా ప్రతి బడ్జెట్ లోనూ ప్రధానమైనటువంటి చర్చ.. ఈ టాక్స్ శ్లాబ్ పైనే జరిగేది.ఇది ప్రైవేటు సెక్టార్లో పనిచేసేవారైనా, చిన్న వ్యాపారాలు చేసేవారైనా ఈ మార్పుకోసం ఆసక్తికరంగా ఎదురుచూసేవారు.దీని వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గినా.. ప్రజల సంక్షేమాన్ని, వారి అవసరాలకోసం ప్రజల చేతుల్లో డబ్బులు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.కరోనానంతర పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు కనబరుస్తోంది.

## బడ్జెట్‌లో తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదు

ఈ-కబురు,హైదరాబాద్



ఫిబ్రవరి 01 : జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్ తో రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ఆ 16 మంది కలిసి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బిజెపితో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్, బిజెపిలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బిఅర్ఎస్ కి ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముప్పై సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారి వల్ల కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కెటిఅర్ మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఎర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బిజెపి, కాంగ్రెస్ యంపిలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కెటిఅర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అంటే ఎంత చిన్నచూపో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ రుజువుచేసిందని కెటిఅర్ అన్నారు. గత బడ్జెట్ మాదిరిగానే ఈ సారి కూడా కనీసం తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదని, ఈ బడ్జెట్ లోనైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వైపు కన్నెత్తైనా చూస్తుందేమో అని నాలుగు కోట్ల ప్రజలు ఎదురుచూశారన్నారు. కానీ అందరి ఆశలపై కేంద్ర ప్రభుత్వం మళ్లీ నీళు చల్లిందన్నారు. రానున్న ఎన్నికల కోసం బీహార్ కు బంగారుపల్లెంలో వడ్డించి.. తెలంగాణకు మాత్రం అన్యాయం చేసిందన్నారు. తెలంగాణకు ఐఐటీ, ఐఐఎం, ఐసర్, ఎన్ఐడీ, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ఏదీ ఇవ్వకపోవడం ఇక్కడి విద్యార్థులకు, యువతకు, వారి తల్లిదండ్రులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో హామీ ఇచ్చిన విభజన హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా వంటి హామీలు ఇన్నాళ్లయినా అమలు చేయని బీజేపీని ఇకపై రాష్ట్ర ప్రజలు నమ్మరన్నారు. పక్కనున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి నిధుల సహాయం అందిస్తూ తెలంగాణకు మెండి చూపించారన్నారు.



# రేవంత్‌రెడ్డి హనీమూన్ ముగిసింది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఈ-కబురు,హైదరాబాద్**

ఫిబ్రవరి 01 : కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో రేవంత్ పాత గురువు, కొత్త బాస్‌లు రాహుల్,సోనియాగాంధీలకు తెలుసని, వారిని అడిగితే కేసీఆర్ దెబ్బ ఎలా ఉంటుందో చెబుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం(ఫిబ్రవరి1) పరిగిలో జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడారు.'కేసీఆర్ కర్ర లేకుండా నిలబడతారు. ముందు రేవంత్‌రెడ్డి కమీషన్ లేకుండా పాలించాలి. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. నా సవాల్‌కు రేవేంత్‌రెడ్డి స్పందించడం లేదు. 71 సంవత్సరాల పెద్ద మనిషి నాయకుడిని పట్టుకొని కట్టె పట్టుకొని నిలబడమంటూ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి నిలబెట్టినవాడు కేసీఆర్ అనే విషయం గుర్తుంచుకో. రేవంత్‌రెడ్డి హనీమూన్ పిరియడ్ ముగిసింది, రేవంత్‌కు ఇక పైన సినిమా చూపిస్తాం. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు రేవంత్ రెడ్డికి దమ్ముంటే లగచర్ల కి రావాలి. రేవంత్‌రెడ్డి వచ్చినా రాకున్నా కొడంగల్‌కి మాత్రం త్వరలో నేను వస్తున్నా..నీకు దమ్ముంటే ఆపు. రేవంత్ తన పోలీసు బలగంతో నన్ను ఎక్కడికక్కడ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు.

కచ్చితంగా కొడంగల్ పోతాం నీ సంగతి చూస్తా. రేవంత్ గతంలో ప్రతిపక్ష నేతగా సిరిసిల్లతోపాటు మంత్రుల నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా తిరగలేదా.. అప్పుడు ఇదే పోలీసులను పెట్టి సమావేశాలకు రక్షణ కల్పించిన విషయం రేవంత్ మర్చిపోయాడు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్‌రెడ్డి. ఆయన కంటే ముందు అనేక మంది ముఖ్యమంత్రులు పనిచేసిన విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా బూతు పురాణం మానేసి పరిపాలన పైన దృష్టి సారించాలి'అని కేటీఆర్ సూచించారు.

# ట్రంప్‌కు షాకిచ్చిన అరబ్ దేశాలు

**ఈ-కబురు,కైరో**

ఫిబ్రవరి 01 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అరబ్ దేశాలు షాకిచ్చాయి. అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తర్వాత తాజాగా ట్రంప్ చేసిన ప్రతిపాదనను అరబ్ దేశాలు తిరస్కరించాయి. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పాలస్తీనాలోని గాజా పూర్తిగా ధ్వంసమైన విషయం తెలిసిందే. ఇప్పటికిప్పుడు ప్రజలు నివసించేందుకు అక్కడి పరిస్థితులు ప్రతికూలంగా మారాయి.

ఈ నేపథ్యంలో అక్కడున్న పాలస్తీనీయులకు పొరుగునే ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌లలో పునరావాసం కల్పించాలని ట్రంప్ ఇటీవల ప్రతిపాదించారు. అయితే ఈ ప్రతిపాదనను అరబ్ దేశాలు తిరస్కరించాయి. ఈమేరకు ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్, పాలస్తీనా అథారిటీ, అరబ్ లీగ్‌లు సంయుక్తంగా ప్రకటన చేశాయి.

కాగా, గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇప్పటివరకు 45 వేలమందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రాణ నష్టంతో పాటు గాజాలో ఆస్తి నష్టం భారీగా సంభవించింది. ప్రజల జీవనానికి కావల్సిన మౌలిక సదుపాయాలేవీ ఇప్పుడక్కడ లేవు. గాజా పునఃనిర్మాణానికి భారీగా నిధుల అవసరం ఉంది. తాజాగా ఇజ్రాయెల్,హమాస్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో గాజా నుంచి చెల్లాచెదురైన అక్కడి వారు తిరిగి గాజాకు చేరుకుంటున్నారు.



# రేవంత్.. గద్దర్‌ను అవమానించింది ఎవరు?

**ఈ-కబురు,హైదరాబాద్**



ఫిబ్రవరి 01 : ప్రజా గాయకుడు గద్దర్‌ను జీవితాంతం అవమానించింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. గద్దర్‌ను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పింది ఎవరు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకనైనా సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు మానేసి ఆరు గ్యారంటీలు.. 420 నకిలీ వాగ్దానాలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. దీంతో, మరోసారి బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.కేంద్రమంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్‌కు కౌంటరిచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ట్విట్టర్‌లో..'పద్మా అవార్డులు ఇవ్వనందుకు నాంపల్లి ఏరియా పేరు మారుస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలకు నవ్వకుండా ఉండలేకపోతున్నాను. ఇదేమైనా చిన్న పిల్లల ఆటా సీఎం చెప్పాలి. గద్దర్‌ను జీవితాంతం అవమానించింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ కాదా?. గద్దర్‌పై ఉపా కేసు ఎవరు పెట్టారు? కాంగ్రెస్ పార్టీనే కదా. గద్దర్ పై 21 కేసులు పెట్టింది ఎవరు?. గద్దర్‌ను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పింది ఎవరు? కాంగ్రెస్ పార్టీనే కదా.

పార్టీలను పక్కన పెడితే దుద్దిల్ల శ్రీపాదరావు.. చిట్టెం నరసింహారెడ్డి వంటి నాయకులు.. ఇంకా చాలామంది ఐపీఎస్ అధికారులు.. పోలీసు కుటుంబాలు నక్సలిజానికి బాధితులు కాదా?. తెలంగాణ హోంమంత్రిగా కూడా ఉన్న సీఎం మాట్లాడే మాటలు ఇవేనా?. సీఎంకు తన ఈగో ప్రదర్శించాలనుకుంటే నాంపల్లి పేరు మార్చుకోవచ్చు. అలాగే సీఎంకు నిజంగా దమ్ము ధైర్యం ఉంటే మొదట హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా.. నిజామాబాద్ పేరును ఇందూరుగా.. మీ సొంత జిల్లా పేరుని పాలమూరుగా మార్చాలని డిమాండ్ చేస్తున్నాను. ఇకనైనా సీఎం చిల్లర రాజకీయాలు మానుకుని ఆరు గ్యారంటీలు.. 420 నకిలీ వాగ్దానాలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలి. తెలంగాణ రాష్ట్రం మీ జాగీరు కాదు మీరిచ్చిన హామీల అమలు చేసేంత వరకు బీజేపీ మిమ్మల్ని వెంటాడుతుంది' అంటూ హెచ్చరించారు.



# అమెరికాలో మరో విమాన ప్రమాదం..

## ఆరుగురు మృతి

**ఈ-కబురు,వాషింగ్టన్**

ఫిబ్రవరి 01 : అగ్ర రాజ్యం అమెరికాలో మరో విమాన ప్రమాదం జరిగింది. ఫిలడెల్ఫియా రాష్ట్రంలో విమానం ఇళ్లపై కూలిపోయింది. దీంతో, ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించినట్టు సమాచారం. ఇక, ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల ప్రకారం.. అమెరికాలోని ఈశాన్య ఫిలడెల్ఫియాలో విమాన ప్రమాదం జరిగింది. ఫిలడెల్ఫియాలోని షాపింగ్‌మాల్ సమీపంలో విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఇళ్లపై కూలిపోయింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇళ్లు, కార్లు దగ్ధమయ్యాయి. విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించడంతో మంటలు ఎగిసిపడ్డాయి.

# గచ్చిబౌలి ఐటీ కారిడార్‌లో కాల్పుల కలకలం..

## పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్

## సిసిఎస్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి గాయాలు

## బత్తుల ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

గచ్చిబౌలి ఐటీ కారిడార్ కాల్పులతో దద్దరిల్లింది. ఓ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ను పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై దొంగ కాల్పులు జరపడంతో ఓ కానిస్టేబుల్ కు బుల్లెట్ తగిలి గాయాలయ్యాయి. సంఘటన గచ్చిబౌలి ఐటీకారిడార్ లోని ఓ పబ్ లో చోటు చేసుకోవడంతో స్థానికంగా తీవ్ర కలకలం చోటు చేసుకుంది. దొంగ కాల్పులు జరిపినా ప్రాణాలకు తెగించి ముందుకు వెళ్లిన పోలీసులు ఎట్టకేలకు దొంగను అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలో సినీ పక్కిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... నగరంతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు, దోపిడీ వంటి నేరాలకు పాల్పడిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ కోసం సిసిఎస్ పోలీసులు గత కొంతకాలంగా గాలిస్తున్నారు. బత్తుల ప్రభాకర్ ను గతంలో పోలీసులు అరెస్టు చేయగా, 2023లో పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. బత్తుల ప్రభాకర్ కదలికలపై నిఘా పెట్టిన సిసిఎస్





పోలీసులు నిందితుడు తరచూ నగరంలోని పబ్బులకు వస్తున్నట్లు తెలుసుకున్నారు. ఈ మేరకు వారాంతంలో భాగంగా శనివారం నిందితుడు పబ్బు కు వస్తాడని భావించి ఐటీ కారిడార్ పరిధిలోని పలు పబ్బుల వద్ద పోలీసులు మాటు వేశారు. కాగా శనివారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో నిందితుడు బత్తుల ప్రభాకర్ ఐటీ కారిడార్ పరిధిలోని ప్రిజమ్ పబ్ కు వచ్చాడు. ప్రభాకర్ ను గుర్తించిన సిసిఎస్ పోలీసులు నిందితున్ని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితుడు తన వద్ద ఉన్న ఓ పిస్తోలుతో పోలీసులపై రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల నుంచి తప్పించుకున్న పోలీసులు నిందితున్ని సమీపించగా ప్రభాకర్ తన వద్ద ఉన్న మరో పిస్తోలుతో పోలీసులపై మరో రౌండ్ కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సిసిఎస్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి పాదానికి బుల్లెట్ తగిలి గాయాలయ్యాయి. కానిస్టేబుల్ తో పాటు పబ్ బౌన్సర్ ఒకరు సైతం గాయపడ్డాడు. వెంటనే అప్రమత్తమైన మిగిలిన పోలీసులు చాకచక్యంగా ప్రభాకర్ ను సమీపించి అదుపులోకి తీసుకున్నారు గాయపడిన కానిస్టేబుల్ వెంకట్ రెడ్డిని సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. కాగా శనివారం కావడంతో పబ్ లో సందర్శకులు ఎక్కువగా ఉండగా, హై సెక్యూరిటీ జోన్ గా ఉండే ఐటీ కారిడార్ లో కాల్పులు చోటు చేసుకోవడం స్థానికంగా కలకలం రేగింది.

పబ్ కు చేరుకున్న సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు, గచ్చిబౌలి పోలీసులు కాల్పుల ఘటనపై విచారణ చేపట్టారు.

### 70 కేసుల్లో నిందితుడు : మాదాపూర్ డిసిపి వినిత్

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు బత్తుల ప్రభాకర్ రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 70 కేసుల్లో నిందితుడని మాదాపూర్ డిసిపి వినీత్ తెలిపారు. గత సంవత్సర కాలంగా బత్తుల ప్రభాకర్ పరారీలో ఉన్నాడని, అతని కోసం సిసిఎస్ పోలీసులు గాలిస్తున్నారని అన్నారు. నిందితుని వద్ద రెండు దేశీ పిస్తోళ్లు, 20 రౌండ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనాలు, దోపిడీల్లో బత్తుల ప్రభాకర్ నిందితుడుగా ఉన్నాడని అన్నారు. గాయపడిన కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ప్రాణాపాయం లేదని డిసిపి తెలిపారు. కాగా గాయపడిన వెంకట్ రెడ్డిని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆసుపత్రిలో పరామర్శించారు.


# ఆర్థిక సంక్షోభంలో మాల్‌దీవులు..

## స్పందించిన భారత్

**ఈ-కబురు,ఢిల్లీ**

ఫిబ్రవరి 01 : మాల్దీవులు భారీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆ దేశ ఆర్థిక పరిస్థితి పాకిస్తాన్, శ్రీలంక మాదిరిగా ఉండబోతోంది. మాల్దీవులలో పెరుగుతున్న ఆర్థిక సంక్షోభానికి సంబంధించిన వివరాలను తెలుసుకుంటున్నామని భారత్ తెలిపింది. రుణ సంక్షోభం కారణంగా మాల్దీవుల ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది.

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాలదీవులలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల గురించి మాట్లాడుతూ ఆ దేశంలో నెలకొన్న పరిస్థితికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. మాల్దీవుల ప్రభుత్వం ఇటీవల భారత్‌తో కుదుర్చుకున్న



ఒప్పందాల గురించి కూడా జైస్వాల్ ప్రస్తావించారు. మాల్‌దీవుల ఆర్థిక పరిస్థితుల కారణంగా భారత్‌కు ఆదాయ నష్టం జరుగుతున్నదని, ఇది ఆందోళన కలిగించే అంశమని జైస్వాల్ పేర్కొన్నారు.

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ)మధ్య జరగనున్న చర్చల గురించి జైస్వాల్ మాట్లాడుతూ పరస్పర అంగీకారంతో కూడిన ఈ ఒప్పందాలను గౌరవించాలని భారత్ భావిస్తున్నదన్నారు. ఫిబ్రవరి 17 నుండి 20 వరకు న్యూఢిల్లీలో బీఎస్ఎఫ్-బీజేబీ మధ్య డైరెక్టర్ జనరల్ స్థాయి చర్చలు జరగనున్నాయి.

ఇవి సరిహద్దు భద్రతా దళాల మధ్య సయోధ్య పరిస్థితులకు సహకరిస్తాయి.ల

భద్రత, వాణిజ్య మౌలిక సదుపాయాల కల్పనను సులభతరం చేయనున్నాయి.

# ఆదాయపు పన్నుల్లో అనూహ్య మార్పులు?



BUDGET- 2025

"మనం వికసిత్ భారత్ దిశగా అడుగులేస్తున్నాం. ఈ బడ్జెట్ సమావేశాలు దేశానికి కొత్త శక్తినీ, ఉత్సాహాన్నీ అందించాలి. అలాగే అందరికి సిరిసంపదలు సమకూర్చే ఆ మహాలక్ష్మి దేవికి వినమ్రంగా చేతులెత్తి మొక్కుతున్నా.. మధ్య తరగతి వర్గాలు, పేదలకు ఆ మాత ప్రత్యేక ఆశీర్వాదాలు అందించాలి".

నిన్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విలేకర్లతో అన్న మాటలివి. ఈ మాటల్ని తేలిగ్గా తీసిపారేయకూడదు. వాటిని విశ్లేషిస్తే ఎన్నో పరమార్థాలు ధ్వనిస్తాయి.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో పేద, మధ్య తరగతి వర్గాలకు ఏదో కచ్చితమైన మేలు జరగబోతోందనే విషయం ప్రధాని మాటల్లో పరోక్షంగా ధ్వనించిందనే చెప్పొచ్చు.



మోదీ 3.%వా% సర్కారు కొలువు తీరిన తర్వాత వస్తున్న తొట్టతొలి పూర్తి స్థాయి బడ్జెట్ ఇది. దీంతో ఈ బడ్జెట్‌కు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. అంతే కాదు.. ఈసారి విస్తృత స్థాయిలో పన్ను సంస్కరణలు చోటుచేసుకోవచ్చని, ఆదాయపు పన్నుల్లో అనూహ్య మార్పులకు ఆస్కారం ఉందనే మాటలు గట్టిగానే వినిపిస్తున్నాయి. బడ్జెట్ అనేసరికి ఆశలు సహజం. ముఖ్యంగా మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలు తమకు మేలు చేసే నిర్ణయాల కోసం ఎప్పటికప్పుడు ఆతృతతో ఎదురుచూస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఆదాయపు పన్నుల విషయంలో వీరి అంచనాలు కోటలు దాటుతాయి. వాస్తవానికి నిజాయతీగా పన్ను చెల్లించే వర్గం ఏదైనా ఉందా? అంటే అది ఉద్యోగులే. వీరికి జీతభత్యాలు చెల్లించేటప్పుడే టీడీఎస్ రూపంలో పన్ను వసూళ్లు జరిగిపోతాయి. కానీ ట్యాక్స్‌ల విషయానికొస్తే మాత్రం ఏళ్ల తరబడి స్వల్ప మార్పులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఫలితంగా అధిక పన్నులు చెల్లిస్తూ, అక్కరకు రాని ఆదాయాలతో మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలు అల్లాడుతూనే ఉంటున్నాయి. కాబట్టి పన్ను రేట్లు తగ్గించడం, ట్యాక్స్ స్లాబుల్లో మార్పులు చేయడం ద్వారా గట్టి ప్రయోజనమే దక్కాలని ఈ వర్గాలు కోరుకోవడంలో తప్పు లేదు. పన్నుల విషయానికొస్తే.. కొత్త స్లాబ్ ప్రకారం ప్రస్తుతం రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదు. ఆదాయాలు పెరిగినప్పటికీ, రేట్లు పెరిగి, ఖర్చులూ విస్తృతమైన నేపథ్యంలో ఈ పన్ను మినహాయింపు పరిమితిని రూ. 5 లక్షలకు పెంచాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇదే కనుక జరిగితే పన్ను చెల్లింపుదారులకు మరింత వెసులుబాటు కలుగుతుంది. తద్వారా వారికి ఖర్చు పెట్టే సామర్థ్యం పెరిగి, ఆర్థిక వ్యవస్థ పురోగమించేందుకు ఆస్కారం ఏర్పడుతుంది.

లి పాత, కొత్త పన్ను విధానాలు రెంటిలోనూ స్టాండర్డ్ డిడక్షన్ ను పెంచాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతం... పాత పన్ను విధానం ప్రకారం రూ.50,000 వరకు, కొత్త ట్యాక్స్ స్లాబుల ప్రకారం రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తోంది.

లి రూ. 10 లక్షలవరకు పన్నులు ఉండకూడదని, రూ.15 లక్షలు పైబడి రూ.20 లక్షల లోపు ఆదాయాలకు 25% రేటుతో ఓ కొత్త స్లాబ్ ప్రవేశపెట్టాలని మరికొన్ని వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

లి రూ. 15 లక్షలు పైబడిన అధికాదాయ వర్గాల వారి నుంచి ప్రస్తుతం 30% పన్ను వసూలు చేస్తూండగా... దీన్ని రూ.18 లక్షలకు, ఇంకా వీలైతే రూ. 20 లక్షలకు పెంచాలనే డిమాండ్లు వినవస్తున్నాయి. అంటే కొత్త ట్యాక్స్ విధానంలో మరిన్ని మినహాయింపులు, డిడక్షన్లు ఇవ్వాలని కూడా కోరుతున్నారు.

లి మధ్య తరగతి, ఉద్యోగ వర్గాల ప్రధాన కల సొంత ఇంటిని సమకూర్చుకోవడం. ఇందుకోసం వాళ్ళు రుణాలపైనే ఆధారపడతారు. కొత్త విధానం ప్రకారం.. తొలిసారి ఇల్లు కొనుక్కునేవాళ్లకు ఈ రుణాల తిరిగి చెల్లింపులో అసలు మొత్తంపై ప్రస్తుతం సెక్షన్ 80 సీ కింద లభిస్తున్న డిడక్షన్ ను రూ. 1.5 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు పెంచాలని వీరు కోరుతున్నారు. అలాగే సెక్షన్ 24 బీ కింద వడ్డీ తగ్గింపు పరిమితిని కూడా రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలనే డిమాండ్లూ వినిపిస్తున్నాయి.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రస్తుతం క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ విధానం అందుబాటులో ఉంది. దీన్ని తమకూ వర్తింప చేయాలని ఆశిస్తున్నారు.

### పాత విధానంలో ప్రస్తుత స్లాబ్ రేట్లు

రూ. 2,50,000 వరకు 0
రూ. 2,50,001 - రూ. 5,00,000: 5%
రూ. 5,00,001 - రూ. 10,00,000: 20%
రూ.10,00,000 పైన: 30 %

### కొత్త విధానంలో ప్రస్తుత స్లాబు రేట్లు

రూ .3,00,000 వరకు: 0%,
రూ. 3,00,001 - 7,00,000: 5%,
రూ. 7,00,001 - 10,00,000: 10%,
రూ. 10,00,001 - 12,00,000: 15%,
రూ. 12,00,001 - 15,00,000 : 20%
రూ. 15,00,001 ఆపైన: 30%.

ఆదాయం రూ. 7 లక్షలు మించకపోతే... అదనంగా రూ. 25,000 వరకు ట్యాక్స్ రిబేటు కూడా లభిస్తుంది.

వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు వారి ఆదాయం రూ. లక్షల లోపు ఉంటే 87A సెక్షన్ కింద రిబేటు పొందవచ్చు. అంటే వారు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదు. మోదీ నిన్న చెప్పినట్లు.. ఆ లక్ష్మీ కటాక్షం సీతారామన్ చేతుల్లోంచి పేద, మధ్యతరగతి.. ఉద్యోగ వర్గాలకు ఎంతవరకు సిద్ధిస్తుందో చూద్దాం.



## మళ్ళీ తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు

నిర్మలా సీతారామన్ 'కేంద్ర బడ్జెట్ 2025-26' ప్రవేశపెట్టడానికి ముందే.. చమురు మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల ధరను తగ్గించాయి. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల రేటు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలు లేదా కొత్త ధరలు ఈ రోజు నుంచే అమలులోకి వస్తాయి.

కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ. 7 తగ్గింది. దీంతో ఢిల్లీలో రూ. 1,804 వద్ద ఉన్న 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,797కి చేరింది. జనవరి 1న కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.14.5 తగ్గి రూ.1,818.5 నుంచి రూ.1,804కి చేరింది.

కోల్‌కతాలో ఈ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.1,911 నుంచి రూ.1,907కి తగ్గింది. ముంబైలో రూ. 1,756 నుంచి రూ. 1,749.50కి అందుబాటులో ఉంది. చెన్నైలో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.1,959.50గా ఉంది.

**వంట గ్యాస్ సిలిండర్ల ధరలు**

గృహాల్లో వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేదు. కాబట్టి ఢిల్లీలో 14 కేజీల డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ పాత ధరకే.. అంటే రూ.803 వద్ద అందుబాటులో ఉంది. లక్నోలో ఈ వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.840.50 కాగా.. ముంబైలో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.802.50. చెన్నైలో ఈ సిలిండర్ ధర రూ.818.50. కోల్‌కతాలో రూ.829గా ఉంది.

## 'ధన్ ధాన్య కృషి యోజన'

BUDGET- 2025

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. భారతదేశం అంతటా రైతులకు ఉత్పాదకత, సుస్థిరత, మార్కెట్ సౌలభ్యాన్ని పెంచడంపై బడ్జెట్ దృష్టి పెడుతుందన్నారు. బడ్జెట్‌లో ప్రధానంగా వ్యవసాయంపై ఫోకస్ పెడుతున్నట్లు పేర్కొన్నారు.



తక్కువ ఉత్పాదకత, సగటు కంటే తక్కువ రుణ పారామితులు ఉన్న 100 జిల్లాలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ధన్ ధాన్య కృషి యోజనను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా, రుణ సౌలభ్యాన్ని మెరుగుపరచడం ద్వారా 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చడం ఈ పథకం లక్ష్యమని చెప్పారు.

రీసెర్చ్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఆర్ఎల్ఐ) పథకం

వ్యవసాయంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, విజయవంతమైన పరిశోధనలు, వాటి అభివృద్ధి ఫలితాల కోసం ఆర్థిక ప్రోత్సాహకాలను అందించేందుకు రీసెర్చ్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. అధిక దిగుబడినిచ్చే, వాతావరణాన్ని తట్టుకునే పంటల అభివృద్ధిని వేగవంతం చేయడమే ఈ పథకం లక్ష్యం.విత్తన నమోదు కోసం వన్ నేషన్, వన్ లైసెన్స్ విధానాన్ని బడ్జెట్ ప్రతిపాదిస్తుంది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు, రైతులకు అధిక నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూసేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగమని నిర్మాలా సీతారామన్ చెప్పారు.

**వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సరళీకరణ**

వ్యవసాయ పెట్టుబడులకు జీఎస్టీ ఫ్రేమ్ వర్క్‌ను సరళతరం చేయడం, నిత్యావసర వస్తువులను మరింత చౌకగా, సుస్థిరంగా మార్చడానికి బడ్జెట్‌లో చర్యలు సాగనున్నాయి.

భారతదేశ వ్యవసాయ విస్తరణలో కీలక చోదకాలుగా ఉన్న ఉద్యానవన, పశుసంపద, చేపల పెంపకం వంటి అధిక విలువ ఆధారిత రంగాల వృద్ధికి బడ్జెట్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

**ప్రభావం ఇలా..**

2025-26 కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న కార్యక్రమాలు వ్యవసాయ ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయని, మార్కెట్ ప్రాప్యతను మెరుగుపరుస్తాయని, వ్యవసాయ పద్ధతుల సుస్థిరతను నిర్ధారిస్తాయని భావిస్తున్నారు. సృజనాత్మకత, పరిశోధన, క్రమబద్ధీకరించిన ప్రక్రియలపై దృష్టి పెట్టడం ద్వారా వ్యవసాయ రంగానికి మేలు చేకూరుతుందని అంచనా వేస్తున్నారు.



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో శనివారం (ఫిబ్రవరి1) ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందన్నారు. బడ్జెట్‌పై శనివారం మధ్యాహ్నం మోదీ స్పందించారు.'భారత్ అభివృద్ధి ప్రయాణంలో ఈరోజు అత్యంత ముఖ్యమైనది. ఇది 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు సంబంధించిన బడ్జెట్.ఈ బడ్జెట్ ప్రతీ భారతీయుడి కలను నెరవేరుస్తుంది. బడ్జెట్ ద్వారా అనేక రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి. సామాన్యులే వికసిత్ భారత్

## ప్రజల జేబులు నింపే బడ్జెట్ ఇది

మిషన్‌ను ముందుకు తీసుకువెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పడుతుంది. సాధారణంగా ప్రభుత్వ ఖజానను ఎలా నింపాలన్నదానిపై బడ్జెట్ ఫోకస్ ఉంటుంది. కానీ ఈ బడ్జెట్ సామాన్యుల జేబులు ఎలా నింపాలన్నదానిపై దృష్టి పెట్టి రూపొందించినది. ఈ బడ్జెట్‌తో దేశ పౌరులు తమ కష్టార్జితాన్ని పొదుపు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. తద్వారా వినియోగం కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతుంది. అణు ఇంధన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు తలుపులు తెరవడం లాంటి చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకువచ్చిన గొప్ప సంస్కరణలు'అని ప్రధాని కొనియాడారు. కాగా, కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు ఆదాయ పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కొత్త పన్ను విధానంలో వేతన జీవులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయించడంతో పాటు పాత విధానంలోనూ శ్లాబులు మార్చి పన్ను తగ్గించారు. దీంతో ఈ బడ్జెట్ ప్రజల చేతిలో మిగులు ధనం ఉండేందుకు దోహదం చేస్తుందన్న వాదన వినిపిస్తోంది.

## స్టార్ హీరోను లాక్ చేయనున్న
# ‘లోకేశ్ కనకరాజ్’

కోలీవుడ్ నటుడు ధనుష్ పాన్ ఇండియా రేంజ్ సినిమాలో నటించనున్నారని కోలివుడ్‌లో వార్తలు వస్తున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌కు లోకేశ్ కనకరాజ్ దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది. రేర్ కాంబినేషన్‌లో ఈ చిత్రం రానున్నడంతో ఫ్యాన్స్ కూడా ఫుల్ జోష్‌లో ఉన్నారు. కోలీవుడ్‌లో మానగరం చిత్రంతో దర్శకుడిగా పరిచయమై ఆ తరువాత ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో వంటి భారీ చిత్రాలను తెరకెక్కించి స్టార్ దర్శకుడిగా లోకేశ్ కనకరాజ్ గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా రజనీకాంత్ కథానాయకుడిగా కూలీ చిత్రాన్ని ఆయన తెరకెక్కిస్తున్నారు.



తరువాత కార్తీ హీరోగా ఖైదీ%-%2తోపాటు మరో రెండు చిత్రాలు కమిట్ అయ్యారు. కాగా నటుడు ధనుష్ విషయానికి వస్తే ఇటీవల కథానాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. అదేవిధంగా తమిళంలో పాటు, తెలుగు, హిందీ, ఆంగ్లం భాషల్లోనూ కథానాయకుడిగా నటిస్తూ వరల్డ్ స్టార్‌గా రాణిస్తున్నారు. ప్రస్తుతం ఈయన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం ఇడ్లీ కడై. అదేవిధంగా ఈయన దర్శకత్వం వహించిన మరో చిత్రం నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడీ కోపం చిత్రం త్వరలో తెరపైకి రానుంది. ఇక తెలుగులో హీరోగా నటిస్తున్న కుబేర చిత్రం కూడా త్వరలో విడుదలకు సిద్ధం అవుతోంది. ఇలా మరిన్ని చిత్రాల్లో ధనుష్ నటించనున్నారు. తాజాగా ఈయన దర్శకుడు లోకేశ్ కనకరాజ్ దర్శకత్వంలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల లోకేశ్ కనకరాజ్ నటుడు ధనుష్‌ను కలిసి కథను వినిపించినట్లు, అది ఆయనకు నచ్చడంతో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. కాగా ఈ క్రేజీ కాంబినేషనల్ తెరకెక్కనున్న చిత్రాన్ని 7స్క్రీన్ స్టూడియో సంస్థ నిర్మించనున్నట్లు సమాచారం. అయితే ధనుష్, దర్శకుడు లోకేశ్ కనకరాజ్ ప్రస్తుతం కమిటైన చిత్రాలను పూర్తి చేసిన తరువాత వీరి కాంబోలో చిత్రం తెరకెక్కనున్నట్లు సమాచారం.

ర్యాగింగ్ భూతానికి ఓ కేరళ బాలుడు బలైన సంగతి తెలిసిందే. కేరళలోని ఎర్నాకుళం ప్రాంతానికి చెందిన మిహిర్ అనే బాలుడు..తోటి విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. జనవరి 15న ఈ ఘటన చోటు చేసుకోకగా.. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టడంతో ఈ విషయం ప్రపంచానికి తెలిసింది. ఈ అమానవీయ ఘటనపై అందరూ విచారం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా హీరోయిన్ సమంత కూడా ఈ ఘటనపై స్పందిచింది. మిహిర్ ఆత్మహత్య గురించి తెలిసి షాకయ్యానని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈమేరకు ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ పెట్టింది.

# వారిని కఠినంగా శిక్షించాలి: సమంత



‘మనం 2025లో ఉన్నాం. అయినప్పటికీ కొంతమంది స్వార్థం, ద్వేషం కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. వేధింపులు, ర్యాగింగ్ వంటికి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తుంది. వీటి వల్ల మనిషి శారీరకంగా, మానసికంగా కుంగిపోతాడు. మన దగ్గర ఎన్నో కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు భయపడుతున్నారు. లోలోనే కుమిలి పోతున్నారు. మనం ఎక్కడో విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నా. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారినుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి’అని సమంత కోరింది.

తన కుమారుడితో తోటి విద్యార్థులు అమానవీయంగా ప్రవర్తించారని మిహిర్ తల్లి సోషల్ మీడియా వేదికగా తెలియజేసింది. మిహిర్‌ను తోటి విద్యార్థులు కొట్టారని, దుర్భాషలాడారని, అతడి చివరి రోజున ఊహించలేని అవమానాన్ని ఎదుర్కొన్నాడని తెలిపారు. వాష్‌రూమ్‌కు తీసుకెళ్లి టాయిలెట్ సీటును నాకించారని, టాయిలెట్‌ను ఫ్లష్ చేసి తలని అందులో పెట్టారని, అవన్నీ భరించలేకనే తన క కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది.మిహిర్ మరణం తర్వాత కూడా వేధింపులు ఆగలేదని చెబుతూ కొన్ని స్క్రీన్ షాట్లను పంచుకున్నారు.మ కుమారుడి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి, డీజీపీకి బాధిత తల్లిదండ్రులు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో త్రిప్పునితుర హిల్ ప్యాలెస్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే మిహిర్ తల్లి ఆరోపణలను సదరు స్కూల్ యాజమాన్యం ఖండించింది.

# యమ్మీ... యమ్మీ...



జనరల్‌గా డిన్నర్ లైట్‌గా తీసుకునే అలవాటు చాలామందికి ఉంటుంది. హీరోయిన్ ఇమాన్వీ కూడా ఇంచు మించు ఇదే టైప్. అయితే గురువారం డిన్నర్‌ని మాత్రం లైట్‌గా కాకుండా ఓ పట్టు పట్టారు. మరి... కళ్ల ముందు పదికి పైగా నోరూరించే వంటకాలు కనిపిస్తే లాగించకుండా ఉంటారా! అది కూడా హీరో ప్రభాస్ ఇంటి నుంచి వచ్చిన వంటకాలాయె. ఆ విషయంలోకి వస్తే... ప్రభాస్ సరసన ఓ కథానాయికగా ఇమాన్వీ నటిస్తున్న ‘ఫౌజీ’ (పరిశీలనలో ఉన్న టైటిల్ అని సమాచారం) చిత్రం తాజా షెడ్యూల్ రెండు మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో ఆరంభమైంది.

ముందు ఇమాన్వీ పాల్గొన్నారు. గురువారం నుంచి ప్రభాస్ కూడా పాల్గొంటున్నారు. ఈ చిత్రం ద్వారా తెలుగు పరిశ్రమకు పరిచయం అవుతున్న ఢిల్లీ బ్యూటీ ఇమాన్వీకి గురువారం డిన్నర్‌కి తన ఇంటి నుంచి భోజనం తెప్పించారు. అవి ఆరగించి, ఆ వంటకాల వీడియో షేర్ చేసి, “ఈ యమ్మీ యమ్మీ... మంచితనానికి థ్యాంక్యూ ప్రభాస్” అని పేర్కొన్నారు ఇమాన్వీ. ఇక హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యుద్ధం నేపథ్యంలో సాగే ప్రేమకథగా రూపొందుతోందని సమాచారం.

# అంకుల్ అని పిలవొద్దు.. కీర్తి సురేశ్



బాలనటిగా వెండితెరకు పరిచయమైంది కీర్తి సురేశ్. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించింది. గీతాంజలి సినిమాతో హీరోయిన్‌గా మారింది. నేను శైలజ మూవీతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతోపాటు తమిళ, మలయాళ భాషల్లోనూపలు సినిమాలు చేసింది. ఇటీవలే బేబీ జాన్‌తో హిందీ బాక్సాఫీస్‌కు పరిచయమైంది.

సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న కీర్తిని ఓ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవొద్దని చెప్పాడట! ఇంతకీ ఆ హీరో ఎవరంటే మలయాళ నటుడు దిలీప్. 2002లో దిలీప్ కథానాయకుడిగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేశ్. దిలీప్ కూతురిగా నటించిన కీర్తి.. తర్వాతికాలంలో అతడి ప్రేయసిగా నటించింది. రింగ్ మాస్టర్ (2014) మూవీలో

ఈ విషయాన్ని కీర్తి తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. ఆమె మాట్లాడుతూ.. దిలీప్ సరసన హీరోయిన్‌గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదు. ఎందుకంటే చిన్నప్పటి నుంచి ఆయన్ను చూస్తూనే ఉన్నాను. తనేమీ మారలేదు, అలాగే ఉన్నాడు. రింగ్ మాస్టర్ మూవీలో నేనే తన గర్ల్‌ఫ్రెండ్ అని తెలియగానే నన్ను పిలిచి ఓ మాట చెప్పారు. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదాన్నని.. అలా మాత్రం పిలవొద్దని కోరాడు. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమన్నాడు. నేను వెంటనే సరే చేట్ట అన్నాను. రింగ్‌మాస్టర్ నా మొదటి హిట్ సినిమా అని చెప్పుకొచ్చింది.

పేరెంట్స్ సలహా

పేరెంట్స్ మేనక-సురేశ్ కుమార్ గురించి చెప్తూ.. ‘సినిమాల్లోకి వచ్చేస్తానన్నప్పుడు అమ్మానాన్న నాకు కొన్ని సలహాలిచ్చారు. సమయపాలన పాటించాలని అమ్మ చెప్పేది. తను సమయానికి సెట్‌లో ఉంటానని నేను కూడా దాన్ని అనుసరించాలని నొక్కి చెప్పింది. సెట్‌లో పనిచేసేవాళ్ల దగ్గరనుంచి డైరెక్టర్ వరకు అందరికీ ఒకేరకమైన గౌరవం ఇవ్వాలంది.

ఇండస్ట్రీలో నేను మంచి పేరు సంపాదించుకున్నాను. దాన్ని అలాగే కాపాడుకోవాలని నాన్న చెప్పాడు. మా ఇంట్లోని వాళ్లందరూ మంచి విమర్శకులు. అమ్మానాన్న కంటే కూడా నా సోదరి నుంచి ప్రశంసలు అందుకోవడం అత్యంత కష్టతరమైన విషయం. నేనేంటో నిరూపించుకోవాలి, వాళ్ల దగ్గర మంచి మార్కులు కొట్టేయాలని ఎప్పుడూ అనుకుంటూ ఉంటాను’ అని కీర్తి చెప్పుకొచ్చింది.’

# సాయి పల్లవికి అనారోగ్యం..



నేచురల్ బ్యూటీ సాయి పల్లవి అనారోగ్యానికి గురయ్యారు. కొన్ని రోజులుగా ఆమె విపరీతమైన జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నారని తండేల్ సినిమా దర్శకుడు చందు మొండేటి తెలిపారు. అంతేకాదు ఆమెకు రెండు రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారని, అందుకే ఆమె ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి రాలేదని చెప్పాడు. అక్కినేని హీరో నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం ‘తండేల్’. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ముంబైలో జరిగింది. ఈ కార్యక్రమానికి సాయి పల్లవి మినహా మిగతా యూనిట్ అంతా హాజరైంది. దీంతో నేచురల్ బ్యూటీ ఫ్యాన్స్ నిరాశకు లోనయ్యారు. ఈవెంట్‌కి రాకపోవడానికి గల కారణం ఏంటని ఆరా తీశారు. సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు వచ్చాయి. దీంతో ఈ విషయంపై తాజాగా డైరెక్టర్ చందునే క్లారిటీ ఇచ్చాడు. ‘సాయి పల్లవి కొన్ని రోజులుగా జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నారు. అయినా కూడా సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్నారు. దీంతో ఆమె ఆరోగ్యం మరింత క్షీణించింది. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజుల పాటు బెడ్ రెస్ట్ అవసరమని చెప్పారు. అందుకే ముంబైలో జరిగిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కి రాలేకపోయింది. ఆమె ఆరోగ్యం కుదుట పడిన తర్వాత మళ్లీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుంది’ అని చందూ మొండేటి తెలిపారు.

ఆమీర్ చేతుల మీదుగా హిందీ ట్రైలర్

తండేల్ హిందీ ట్రైలర్‌ని బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండేల్ ట్రైలర్ నాకు చాలా నచ్చింది. ఫెంటాస్టిక్ గా ఉంది. డైరెక్టర్ చాలా అద్భుతంగా తీశారు. మ్యూజిక్ ఫెంటాస్టిక్ గా ఉంది. దేవిశ్రీ చేసిన డింకచిక డింకచిక సాంగ్ నా ఫేవరెట్. బేసిగ్గా నాకు డాన్స్ చేయడం ఇష్టం ఉండదు కానీ డాన్స్ చేయడం స్టార్ట్ చేస్తాను. తండేల్ ట్రైలర్ లో హార్ట్ టచింగ్ ఎమోషన్స్ వున్నాయి. చైతన్య ఫెంటాస్టిక్ యాక్టర్. ఐడియల్ కోస్టార్. తనతో వర్క్ చేయడం చాలా అమెజింగ్ ఎక్స్‌పీరియన్స్’ అన్నారు.

నాగ చైతన్య మాట్లాడుతూ.. ‘సాయి పల్లవి తో చేసిన లవ్ స్టోరీ ట్రైలర్ ని అమీర్ ఖాన్ గారు చూసి చాలా బాగుందని మెసేజ్ పెట్టారు. ఆ సినిమా పెద్ద హిట్ అయ్యింది. ఇప్పుడు తండేల్ ట్రైలర్ ని అమీర్ ఖాన్ గారు లాంచ్ చేయడం చాలా బలాన్ని ఇచ్చింది. అరవింద్ గారితో చేసిన 100% లవ్ నా కెరీర్ లో ఒక టర్నింగ్ పాయింట్. తండేల్’ కూడా మరో టర్నింగ్ పాయింట్ అవుతుందని భావిస్తున్నాను.చందు చాలా అద్భుతంగా సినిమాని తీశాడు. దేవిశ్రీ పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. సాయి పల్లవి చాలా అద్భుతంగా నటించింది. మీరంతా ఫిబ్రవరి 7న సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

# తన్మయ్ సూపర్ సెంచరీ

**హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 326.. విదర్భ రెండో ఇన్నింగ్స్ 56/2 .. రంజీ ట్రోఫీ**



నాగ్‌పూర్: సహచరుల నుంచి పెద్దగా సహకారం లభించకపోయినా... ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (232 బంతుల్లో 136బీ 13 ఫోర్లు, 1 సిక్స్) సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. ఫలితంగా రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా విదర్భతో జరుగుతున్న మాయ్‌చ్‌లో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకోగలిగింది. ఓవర్‌నైట్ స్కోరు 90/2తో శుక్రవారం రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన హైదరాబాద్ జట్టు చివరకు 91.4 ఓవర్లలో 326 పరుగులకు ఆలౌటైంది.

తన్మయ్ ఒంటరి పోరాటం చేయగా... తక్కినవాళ్లు మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. హిమతేజ (64 బంతుల్లో 31బీ 3 ఫోర్లు), వరుణ్ గౌడ్ (55 బంతుల్లో 24బీ 2 ఫోర్లు), రాహుల్ బుద్ధి (43 బంతుల్లో 26బీ 3 ఫోర్లు), తనయ్ త్యాగరాజన్ (24బీ 2 ఫోర్లు, 2 సిక్సులు), కెప్టెన్ చామా మిలింద్ (38బీ 8 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేశారు.

వీరందరితోనూ తన్మయ్ భాగస్వామ్యాలు నమోదు చేశాడు. విదర్భ బౌలర్లలో యశ్ ఠాకూర్ 3 వికెట్లు పడగొట్టగా... హర్‌ష్, ఆకాశ్, పార్థ్ తలా రెండు వికెట్లు తీశారు.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ శుక్రవారం ఆట ముగిసే సమయానికి 19.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. ధ్రువ్ షోరే (23), ఆదిత్య (5) ఔట్ కాగా... అథర్వ తైడె (20 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. హైదరాబాద్ బౌలర్లలో మొహమ్మద్ సిరాజ్, రక్షణ్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. చేతిలో 8 వికెట్లు ఉన్న విదర్భ... హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 80 పరుగులు వెనుకబడి ఉంది.

మరోవైపు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు... జట్టు ఆటతీరును ప్రశంసించారు. ఈ సీజన్‌లో 4 సెంచరీలు, 2 హాఫ్‌సెంచరీలు సాధించిన ఓపెనర్ తన్మయ్ అగర్వాల్‌కు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ రూ. 1 లక్షనగదు బహుమతిని ప్రకటించారు. ఈ సీజన్‌లో 33 వికెట్లు తీసిన తనయ్ త్యాగరాజన్, కెప్టెన్ చామా మిలింద్, టీమిండియా ప్లేయర్ మొహమ్మద్ సిరాజ్‌ను జగన్‌మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# పాండ్యా, దూబే మెరుపులు..

## సిరీస్ టీమిండియా వశం

టాప్-ఫోర్ పరుగుల్లో వెనుకబడినా... ఓ దశలో జట్టు స్కోరు(12/3) గుబులు రేపినా... మిడిలార్డర్‌లో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేల మెరుపులతో భారత్ మ్యాచ్ గెలిచి టి20 సిరీస్ కైవసం చేసుకుంది. వరుణ్ మాయాజాలం మలుపుతిప్పగా... రవి బిష్ణోయ్, హర్షిత్ రాణాల బౌలింగ్ భారత్ నాలుగో టి20లో గెలిచేలా చేసింది.

సమం కాదు... సొంతమే! సిరీస్‌ను ఆఖరి సమరం దాకా లాక్కెళ్లకుండా భారత్ నాలుగో టి20లోనే తేల్చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన 15 పరుగులతో ఇంగ్లండ్‌పై గెలిచి ఇంకో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ కైవసం చేసుకుంది. మొదట భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా (30 బంతుల్లో 53బీ 4 ఫోర్లు, 4 సిక్సులు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శివమ్ దూబే (34 బంతుల్లో 53బీ 7 ఫోర్లు, 2 సిక్సులు) మెరిపించారు.

ఇంగ్లండ్ బౌలర్ సకిబ్ మహమూద్ 3, జేమీ ఓవర్టన్ 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగుల వద్ద ఆలౌటైంది. హ్యారీ బ్రూక్ (26 బంతుల్లో 51బీ 5 ఫోర్లు, 2 సిక్సులు), డకెట్ (19 బంతుల్లో 39బీ 7 ఫోర్లు, 1 సిక్స్) ఉన్నంతసేపూ దంచేశారు. అయితే గత మ్యాచ్ మాదిరి వరుణ్ చక్రవర్తి (2/28) స్పిన్ మలుపు మరుగున పడకుండా... దూబే స్థానంలో 'కన్‌కషన్'గా వచ్చిన హర్షిత్ రాణా (3/33), రవి బిష్ణోయ్ (3/28) పేస్%-%స్పిన్‌ల వైవిధ్యం ఇంగ్లండ్‌ను లక్ష్యానికి దూరం చేసింది.

**దూబే, పాండ్యా ఫిఫ్టీ-ఫిఫ్టీ**

సంజూ సామ్సన్ (1), తిలక్‌వర్మ (0), కెప్టెన్ సూర్యకుమార్ (0)ల వైఫల్యంతో భారత్ 12/3 స్కోరు వద్ద కష్టాల్లోపడింది. అభిషేక్ (19 బంతుల్లో 29బీ 4 ఫోర్లు, 1 సిక్స్), రింకూ సింగ్ (26 బంతుల్లో 30బీ 4 ఫోర్లు, 1 సిక్స్)ల జోరు ఎంతోసేపు సాగలేదు. ఈ దశలో దూబే, పాండ్యా ఆరో వికెట్‌కు వేగంగా 87 పరుగులు జోడించారు. 27 బంతుల్లో హార్దిక్, 31 బంతుల్లో దూబే అర్ధసెంచరీలు సాధించారు. దీంతో భారత్ పోరాడే లక్ష్యం నిర్దేశించగలిగింది. మరోవైపు డకెట్, సాల్ట్ (23బీ 4 ఫోర్లు)లు ధాటిగా ఛేదన ఆరంభించారు. ఇంగ్లండ్ స్కోరు 62కు చేరగానే డకెట్, కాసేపటికే సాల్ట్, బట్లర్ (2)... వందకు చేరే క్రమంలో లివింగ్‌స్టోన్ (9) అవుటయ్యారు. అయినా 14 ఓవర్లలో 124/4 స్కోరు వద్ద ఇంగ్లండ్ పటిష్టంగానే కనిపించింది. ఈ దశలో 15వ ఓవర్ వేసిన వరుణ్ క్రీజులో పాతుకుపోయిన బ్రూక్‌తో పాటు బ్రైడన్ కార్స్ (0)లను అవుట్ చేయడంతో 30 బంతుల్లో 49 పరుగుల సమీకరణం విజయానికి ఊపిరిపోసింది. బిష్ణోయ్, రాణాలు వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు.

**స్కోరు వివరాలు**

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) కార్స్ (బి) సకిబ్ 1బీ అభిషేక్ (సి) జాకబ్ (బి) రషీద్ 29బీ తిలక్ (సి) ఆర్చర్ (బి) సకిబ్ 0బీ సూర్యకుమార్ (సి) కార్స్ (బి) సకిబ్ 0బీ రింకూసింగ్ (సి) రషీద్ (బి) కార్స్ 30బీ దూబే రనౌట్ 53బీ పాండ్యా (సి) బట్లర్ (బి) ఓవర్టన్ 53బీ అక్షర్ (సి) జాకబ్ (బి) ఓవర్టన్ 5బీ అర్ష్ దీప్ రనౌట్ 0బీ రవిబిష్ణోయ్ నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 10బీ మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 181. వికెట్ల పతనం: 1%-12, 2-12, 3-12, 4-57, 5-79, 6-166, 7-180, 8-180, 9-%181. బౌలింగ్: ఆర్చర్ 4%-0-37-%0, సకిబ్ 4%-1-35-%3, బ్రైడన్ కార్స్ 4%-0-39-%1, ఓవర్టన్ 4%-0-32-%2, అదిల్ రషీద్ 4%-0-35-1.

%ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (బి) అక్షర్ 23బీ డకెట్ (సి) సూర్యకుమార్ (బి) బిష్ణోయ్ 39బీ బట్లర్ (సి) రాణా (బి) బిష్ణోయ్ 2బీ బ్రూక్ (సి) అర్ష్ దీప్ (బి) వరుణ్ 51బీ లివింగ్‌స్టోన్ (సి) సామ్సన్ (బి) రాణా 9బీ జాకబ్ (సి) సూర్యకుమార్ (బి) రాణా 6బీ కార్స్ (సి) అర్ష్ దీప్ (బి) వరుణ్ 0బీ ఓవర్టన్ (బి) రాణా 19బీ ఆర్చర్ (బి) బిష్ణోయ్ 0బీ రషీద్ నాటౌట్ 10బీ సకిబ్ (సి) అక్షర్ (బి) అర్ష్ దీప్ 1బీ ఎక్స్‌ట్రాలు 6బీ మొత్తం (19.4 ఓవర్లలో ఆలౌట్) 166. వికెట్ల పతనం: 1%-62, 2-65, 3-67, 4-95, 5-129, 6-133, 7-137, 8-146, 9-163, 10-%166. బౌలింగ్: అర్ష్ దీప్‌సింగ్ 3.4%-0-35-%1, హార్దిక్ పాండ్యా 1%-0-11-%0, వరుణ్ చక్రవర్తి 4%-0-28-%2, అక్షర్ పటేల్ 3%-0-26-%1, రవి బిష్ణోయ్ 4%-0-28-%3, హర్షిత్ రాణా 4%-0-33-3.





## విజేతలకు అవార్డులు అందజేత..

# పూర్తి జాబితా

### సచిన్‌కు జీవిత సాఫల్య పురస్కారం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నమన్ అవార్డుల వేడుక శనివారం ముంబైలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారత క్రికెట్ దిగ్గజం, శతక శతకాల ధీరుడు సచిన్ టెండుల్కర్‌ను బీసీసీఐ జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించింది.



అదే విధంగా.. గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లకు ఈ సందర్భంగా పురస్కారాలు అందజేశారు. పురుషుల ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్ విభాగంలో పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు అవార్డు దక్కింది. అన్ని ఫార్మాట్లలోనూ గతేడాది అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బుమ్రాకు బీసీసీఐ 'పాలీ ఉమ్రిగర్ బెస్ట్ క్రికెటర్' అవార్డు అందజేసింది.

అదే విధంగా.. మహిళల క్రికెట్‌లో స్మృతి మంధానకు 'పాలీ ఉమ్రిగర్ బెస్ట్ క్రికెటర్' దక్కింది. ఇక భారత లెజెండరీ స్పిన్నర్, ఇటీవలే రిటైర్మెంట్ ప్రకటించిన రవిచంద్రన్ అశ్విన్‌ను ప్రత్యేక పురస్కారంతో బీసీసీఐ సత్కరించింది. మూడు ఫార్మాట్లలో కలిపి 765 వికెట్లు తీసిన అశూ సేవలకు గుర్తింపుగా అవార్డు అందజేసింది.

ఇక ఈ అవార్డుల ప్రదానోత్సవంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, మహిళా క్రికెటర్లు స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే ఈ ఈవెంట్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మొత్తంగా 26 మంది క్రికెటర్లు పురస్కారాలు అందుకున్నారు.



## చాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి

# హర్షిత్ రాణా వస్తాడు

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణాపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ ప్రశంసలు కురిపించాడు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్ అరంగేట్రంలోనే అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడని.. అతడికి మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నాడు. ఇదే జోరు కొనసాగిస్తే.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్లోనూ హర్షిత్ ఆడవచ్చని అంచనా వేశాడు.

కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న హర్షిత్ రాణా.. గతేడాది ఆ జట్టు చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. నాడు కోల్‌కతా మెంటార్‌గా ఉన్న గౌతం గంభీర్ టీమిండియా హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత హర్షిత్‌కు జాతీయజట్టులో త్వరగానే అవకాశం వచ్చింది.

**ఆసీస్‌లో అరంగేట్రం**

ఇటీవల ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ సందర్భంగా హర్షిత్ రాణా టీమిండియా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. పెర్త్ టెస్టులో నాలుగు వికెట్లతో మెరిశాడు. అయితే, అంతకంటే ముందే పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఎంపికైనా తుదిజట్టులో మాత్రం ఆడే అవకాశం రాలేదు.

**కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి**

కానీ అనూహ్యంగా ఇంగ్లండ్‌తో నాలుగో టీ20 సందర్భంగా హర్షిత్ రాణా టీమిండియా తరఫున పొట్టి ఫార్మాట్లో అడుగుపెట్టాడు. శివం దూబేకు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి.. నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసి మూడు వికెట్లు కూల్చాడు. హార్డ్ హిట్టర్ లియామ్ లివింగ్‌స్టోన్(9)తో పాటు జాకొబ్ బెతల్(6) రూపంలో కీలక వికెట్లు తీసిన ఈ రైటార్మ్ పేసర్ జేమీ ఓవర్టన్(19)ను కూడా అవుట్ చేశాడు.

'కంకషన్ సబ్‌స్టిట్యూట్' వివాదం సంగతి పక్కనపెడితే... కీలక సమయంలో కీలక వికెట్లు తీయడం ద్వారా టీమిండియా విజయంలో ప్రధాన పాత్ర పోషించిన హర్షిత్ రాణాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రన్ అక్మల్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

# ఐదో టీ20లో తప్పక ఆడిస్తాం..



దాదాపు ఏడాది తర్వాత టీమిండియా తరఫున పునరాగమనం చేశాడు సీనియర్ పేసర్ మహ్మద్ షమీ. ఇంగ్లండ్‌తో మూడో టీ20 సందర్భంగా భారత తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే, మంగళవారం నాటి(జనవరి 28) ఈ మ్యాచ్‌లో షమీ కొత్త బంతితో ఆకట్టుకోలేకపోయాడు.

ఫలితంగా రాజ్‌కోట్ టీ20లో మూడు ఓవర్లకే పరిమితమైన షమీ.. మొత్తంగా 25 పరుగులు ఇచ్చి.. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో అతడికి ఆడే అవకాశం రాలేదు. షమీపై వేటు వేసిన టీమిండియా యాజమాన్యం యువ తరంగం అర్ష్‌దీప్ సింగ్‌ను మళ్లీ వెనక్కి పిలిపించింది. ఈ నేపథ్యంలో షమీ మళ్లీ తుది జట్టులోకి వస్తాడా? లేదా? అన్న చర్చ మొదలైంది. ఈ క్రమంలో టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లండ్‌తో ఐదో టీ20లో షమీని ఆడిస్తామనే సంకేతాలు ఇచ్చాడు. నాలుగో టీ20 జరుగుతున్న సమయంలో మీడియాతో మాట్లాడుతూ.. "షమీ బాగానే ఉన్నాడు.

అతడు చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు. వార్మప్ మ్యాచ్‌లలోనూ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అతడు జట్టుతో చేరడం సంతోషంగా ఉంది. తదుపరి మ్యాచ్‌లో అతడికి ఆడే అవకాశం రావచ్చు. అయితే, అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పలేం. ఏదేమైనా.. అతడు తిరిగి టీమిండియాలోకి రావడం బౌలింగ్ విభాగానికి సానుకూలాంశం. ఎంతో అనుభవజ్ఞుడు. తన అనుభవాలను యువ బౌలర్లతో పంచుకుంటున్నాడు. బౌలర్‌గా తన జ్ఞానాన్ని వాళ్లకూ పంచుతున్నాడు. షమీ రాకతో భారత క్రికెట్‌కు కొత్త జోష్ వచ్చింది. షమీ నుంచి గొప్ప ప్రదర్శన కోసం ఎదురుచూస్తున్నాం" అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్ తర్వాత షమీ జాతీయ జట్టుకు దూరమైన విషయం తెలిసిందే. చీలమండ గాయం వేధిస్తున్నా ఐసీసీ టోర్నీలో మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తర్వాతే సర్జరీ చేయించుకున్నాడు. అనంతరం జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందిన షమీ.. కోలుకోవడానికి దాదాపు ఏడాది పట్టింది. అనంతరం.. బెంగాల్ తరఫున రంజీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకున్న షమీని.. బీసీసీఐ ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక చేసింది. అదే విధంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 జట్టులోనూ చోటిచ్చింది.